రంజాన్ వేళలు

ఇఫ్తార్ - మంగళవారం
సాయంత్రం 6:29

సహర్ - బుధవారం
ఉదయం 5:10

ఎయిర్‌పోర్టు కార్గో ఘనత

» సేవల్లో 22శాతం వృద్ధి

రంగారెడ్డి అర్బన్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ విమానాశ్రయ కార్గో రికార్డును సొంతంచేసుకుందని ఎయిర్‌పోర్టు అధికారులు సోమవారం తెలిపారు. 2023తో పోల్చితే 2024లో 22 శాతం(1,80,914 టన్నుల) వృద్ధి సాధించిందన్నారు. ఇంటర్నేషనల్ ఎయిర్ కార్గో 1,08520 టన్నులు, దేశీయ కార్గో 72,395 టన్నుల మేర రవాణా చేశామన్నారు. ఇంజినీరింగ్ వస్తువులు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ వస్తువుల ఎగుమతి, దిగుమతుల్లో భారీ వృద్ధి సాధించిందన్నారు. కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ప్రచురించిన నేషనల్ టైమ్ రిలీజ్ స్టడీ(ఎన్టీఆర్ఎస్) 2024 ప్రకారం కార్గోలో ఉత్తమ విమానాశ్రయంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు గుర్తింపొచ్చిందన్నారు. కార్గో టెర్మినల్ ఉగ్రవాదంపై 'అమెరికా కస్టమ్స్ ట్రేడ్ పార్ట్నర్‌షిప్ అగైనెస్ట్ టెర్రరిజం(సీటీపీఏటీ)' సర్టిఫికెట్‌ను సాధించిందని తెలిపారు. కీలక ద్వారంగా(గేట్‌వే) పనిచేస్తున్న ఎయిర్‌పోర్టు కార్గో ప్రపంచ వ్యాప్త ప్రముఖ మార్కెట్లకు ఎగుమతులను సులభతరం చేసిందని చెప్పారు. అత్యధిక ధర ఉండే ఔషధ ఉత్పత్తుల రవాణాలో 72శాతం వాటాను కలిగి ఉందన్నారు. ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ హైదరాబాద్ అడ్డిస్ అబాబ మధ్య వారానికి రెండు ఫ్రెయిటర్ సేవలను నిర్వహించడం ద్వారా హైదరాబాద్ కార్గో ఆఫ్రికా మార్కెట్‌తో అనుసంధానమైందన్నారు.

9 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్

మరో ఇద్దరి పరార్

పోలీసుల దర్యాప్తు

7

సదరం శిబిరం, దివ్యాంగులకు గుర్తింపు కార్డుల జారీని మరింత పదిలంగా, మెరుగ్గా, పకడ్బందీగా నిర్వహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. పాత విధానానికి స్వస్తిచెప్పి కొత్త (యూడీఐడీ) సేవలను త్వరలోనే అందుబాటులోకి తేనున్నాయి. ఇకపై వైద్యులు పూర్తిస్థాయిలో ఆన్‌లైన్ ద్వారానే అర్హుల వైకల్య శాతం నమోదు, నిర్ధారణ, సదరం కార్డు మంజూరు వంటి సేవలను అందించనున్నారు.



దివ్యాంగులకు స్మార్ట్ కార్డులు!


అందుబాటులోకి యూడీఐడీ పోర్టల్



ఇకపై సదరం సేవలు సులభతరం

వైకల్య స్థాయిలు 7 నుంచి 21కి పెంపు

జిల్లాకు వనస్థలిపురం, గాంధీ ఆస్పత్రుల కేటాయింపు



రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో దివ్యాంగులకు సదరం సేవలు మరింత సులభతరం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్తగా యూడీఐడీ(యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ) పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఇకపై దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం సదరం శిబిరంలో గంటల తరబడి నిల్చోవాల్సిన అవసరం లేదు. దివ్యాంగులు నేరుగా మీసేవ కేంద్రాల్లో ఆన్‌లైన్ ద్వారా ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకునేలా పోర్టల్‌ను రూపొందించారు. సమగ్ర వివరాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, సంతకం, ఆధార్ తదితర గుర్తింపు కార్డులను పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి సదరం శిబిరం నిర్వహించే (ఆస్పత్రిని)స్థలాన్ని ఎంపిక చేసుకోవాలి. ఈ క్రమంలో దరఖాస్తుదారు సందరం శిబిరానికి హాజరుకావాల్సిన వివరాలను నిర్వాహకులు ఫోన్ మెసేజ్ పంపుతారు. వైద్యులు గతంలో మాదిరిగా వందలకొద్ది

మిగతా 8వ పేజీలో...



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

దరఖాస్తులను పరిష్కరించాలి

రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి సమస్యలు, దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 57 ఫిర్యాదులొచ్చాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 34, ఇతర శాఖల నుంచి 23 ఫిర్యాదులందాయి. ప్రజలు సమస్యలపై అర్జీలను ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ.. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, డీఆర్వో సంగీత, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న రామారావు, శ్రీనేష్‌కుమార్

కలెక్టరేట్ ఉద్యోగులకు... హెచ్‌ఆర్‌ఏ 24శాతం ఇవ్వాలి

రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ 24శాతానికి పెంచాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా ప్రెసిడెంట్ కె.రామారావు, కార్యదర్శి శ్రీనేష్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం ఇచ్చారు. లక్డీకాపూల్ నుంచి కలెక్టరేట్‌ను కొంగర కలాన్‌కు మార్చడం ప్రజలు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మంత్రికి విన్నవించారు. కలెక్టరేట్ నగరంలోని లక్డీకాపూల్‌లో ఉన్నప్పుడు హెచ్‌ఆర్‌ఏ 24శాతం ఉండేదని, అక్కడి నుంచి కొంగరకలాన్‌కు మార్చడంతో హెచ్‌ఆర్‌ఏ 11శాతానికి చేరిందన్నారు. కలెక్టరేట్‌లో 600మంది వరకు ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చేందుకు సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల సమస్య తీర్చుతూ ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏను 24శాతానికి పెంచాలని మంత్రిని కోరారు.

భవనాల వినియోగమేది?

ఆమనగల్లులో నిరుపయోగంగా ప్రభుత్వ ఆస్తులు

విలువైన స్థలాలు అన్యాక్రాంతమయ్యే ఆస్కారం

చిన్నపాటి మరమ్మతులు చేస్తే వాడుకలోకి

సర్కారు ఆస్తుల పరిరక్షణపై నిర్లక్ష్యం



శిథిలమైన బీసీ హాస్టల్ భవనం

ఆమనగల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఆస్తులకు పరిరక్షణ కరువైంది. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు వినియోగంలో లేక శిథిలమవుతున్నాయి. ఆమనగల్లులో అనేక ప్రభుత్వ భవనాలు పనికిరాకుండా పోతున్నాయి. భవనాల వినియోగంలో అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కన్పిస్తోంది. కొన్ని మరమతులతో కొన్ని భవనాలను వినియోగంలోకి తేవొచ్చు. ఆ దిశగా ఎవరూ ప్రయత్నించడం లేదు. మండలంలో నేటికీ కొన్ని శాఖలకు భవనాల్లేవు. నిరుపయోగంగా ఈ భవనాలను వినియోగిస్తే ప్రజలకు సౌకర్యాలు కలిగే వీలుంది. కొన్ని ప్రభుత్వ భవనాల స్థలాలు అన్యాక్రాంతమయ్యే పరిస్థితి ఏర్పడింది. సర్కారు ఆస్తుల సంరక్షణపై అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. ఆమనగల్లులోని సబ్‌స్టేషన్ వద్ద శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిని ఆనుకొని 35ఏళ్ల క్రితం నీటి పారుదల శాఖ కార్యాలయాన్ని నిర్మించారు. దీని పక్కనే శ్మశాన వాటిక ఉండడంతో ఐదారేళ్లే వినియోగించి వదిలేశారు. ఈ భవనం తలుపులు, కిటికీలు, ఇతర విలువైన వస్తువులను ఎత్తుకపోయారు. పదేళ్ల క్రితం రూ.2లక్షలతో రిపేర్ చేసినా వినియోగించలేదు. దీంతో ఇది పశువుల అవాసంగా మారింది. ఇరిగేషన్ శాఖకు

మిగతా 8వ పేజీలో...

మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి



ఆమనగల్లులో శిథిలమవుతున్న ప్రభుత్వ భవనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి. సొంత భవనాలు లేని శాఖలకు వాటిని వినియోగించాలి. ఇందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలి. లేందటే ఈ స్థలాలు కబ్జాకు గురయ్యే ఆస్కారం ఉంది.

\- ఎర్రవోలు శ్రీను, ఆమనగల్లు

సమాచారం

31వరకు ఎల్‌ఆర్ఎస్ చెల్లిస్తే 25శాతం రాయితీ!

రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఎల్‌ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల ఓనర్లు ఈ నెల 31 వరకు క్రమబద్ధీకరణ రుసుం చెల్లిస్తే 25శాతం రాయితీ వర్తిస్తుందని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో ఎల్‌ఆర్ఎస్‌పై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అక్రమ లేఅవుట్ల/ప్లాట్ల క్రమబద్ధీకరణకు తెచ్చిన ఎల్‌ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు అక్రమ లేఅవుట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ప్రతి ప్లాట్‌దారు ఎల్‌ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కూడళ్లలో ఫ్లెక్సీలతో డిస్‌ప్లే, ఆడియో రికార్డులతో ఆటోల ద్వారా ప్రచారం కల్పించాలని తెలిపారు. ఎల్‌ఆర్ఎస్ రుసుం మార్చి 31లోగా చెల్లిస్తే 25శాతం తగ్గింపు వస్తుందని కలెక్టర్ వివరించారు.



గడ్డమల్లయ్యగూడలో టమాట చేనును పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ పీడీ సురేశ్

ఆరుతడి సాగుపై దృష్టి సారించాలి

» కూరగాయ పంటలతో అధిక లాభాలు : పీడీ సురేశ్

యాచారం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రైతులు తక్కువ పొలం, తక్కువ నీటితో అధిక లాభాలు గడించాలని, కూరగాయల సాగుపై ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తేవాలని జిల్లా ఉద్యానవన ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేశ్ అన్నారు. సోమవారం చౌదర్‌పల్లి, గడ్డమల్లయ్యగూడ, మొండిగౌరెల్లి గ్రామాల్లో చేస్తున్న కూరగాయ, ఆకుకూరల పంటలను పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా నగరానికి ఆనుకొనే ఉండడంతో కూరగాయల మార్కెటింగ్‌కు అనువుగా ఉందన్నారు. ఈ సాగులో రైతులకు ఎలాంటి సహాయం కావాలన్నా అందజేస్తామని చెప్పారు. ఐఎస్ఐ ప్రమాణం ఉన్న విత్తనాలే కొనాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నీరు లభ్యత తక్కువ ఉన్నందున డ్రిప్, స్ప్రింక్లర్ల విధానంలో సాగుచేస్తే నీటి ఆదాతో పాటు ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వేస్కోవచ్చన్నారు. నీటి పొదుపై ఇక్కడి రైతులు శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు. టమాట, వంకాయ, కాకర, బీర, పొట్ల, బెండ, దొండ, క్యారెట్, క్యాలీఫ్లవర్ వంటి కూరగాయలు, కొత్తిమీర, పూదీన, పాలకూర, సుక్కకూర, మెంతెం వంటి ఆకుకూరలు సాగుచేయడం ప్రశంసనీయమన్నారు. పవర్ వీడర్, మినీ రైస్‌వీడర్ల వంటి సాంకేతికతను రైతులు వినియోగించుకోవడం ప్రశంసనీయమన్నారు. తాము కొత్తపేట రైతు బజార్, మాదన్నపేట మార్కెట్, మాల్, యాచారంలలో కూరగాయలు అమ్ముతున్నామని రైతులు పీడీకి తెలిపారు. రైతు బజార్లకు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధికారులు బస్సులను నడపాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయ ఏఈఓ హరివెంకటప్రసాద్, ఏవో రవినాథ్, ఏఈవోలు వసంత, సంతోష్‌కుమార్, రాధ, స్థానిక రైతులు పాల్గొన్నారు.



కోదండరెడ్డితో జాతీయ కిసాన్ సంఘటన్ నాయకులు

ఫార్మాసిటీని రద్దు చేస్తాం

» రైతులకిచ్చిన మాట నెరవేరుస్తాం

» వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

యాచారం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు తాము యాచారం మండల ప్రజలకు ఇచ్చిన మాటను ఎట్టి పరిస్థితుల్లో నెరవేరుస్తామని, ఫార్మాసిటీని రద్దు చేసి తీరుతాం అని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి జాతీయ కిసాన్ సంఘటన్ అధ్యక్షుడు డాక్టర్ సునీలం, సంఘటన్ పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల కన్వీనర్ లింగరాజ్‌లు హైదరాబాద్‌లో కోదండరెడ్డిని కలిసి ఫార్మాసిటీ రద్దుపై చర్చించారు. భూసేకరణ రద్దు చేయాలని వారు కోరగా.. తాము రైతులకు అండగా ఉంటామని కోదండరెడ్డి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నడుచుకుంటుందని తెలిపారు. బలవంతం భూసేకరణ చేయొద్దని కోదండరెడ్డిని కోరగా అలా చేయడం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉంటుందని, విషతుల్య ఫార్మాసిటీ ఏర్పాటును తమ ప్రభుత్వం కూడా వ్యతిరేకిస్తోందని కోదండరెడ్డి వివరించారు.

'తెలంగాణ కోటి వృక్షార్చన' పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రాకేశ్‌మోహన్ డోబ్రియల్

శంషాబాద్ రూరల్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): అటవీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం అరణ్యభవన్‌లో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ రాకేశ్‌మోహన్ డోబ్రియల్‌ను సోమవారం టీఎస్ఎస్‌వో వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనివాస్ కలిశారు. 'తెలంగాణ కోటి వృక్షార్చన' పోస్టర్‌ను ఆవిష్కరించారు. డోబ్రియల్ మాట్లాడుతూ.. కోటి వృక్షార్చన కార్యక్రమంలో ప్రతొక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రఘు, సుధాకర్, సంపత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు పంచే వరకు పోరాటం

తలకొండపల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. గతంలో కేటాయించిన భూముల్లో భూస్వాములు పట్టాలు పొంది అనుభవిస్తున్నారన్నారు. ఖానాపూర్‌లో ప్రజా సమస్యలపై సోమవారం ఇంటింటి సర్వే నిర్వహించారు. హాజరైన యాదయ్య మాట్లాడుతూ.. పేదలు, రైతుల, కూలీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఖానాపూర్‌లోని సర్వే నంబర్ 16, 18, 20లలో 24ఎకరాల 20గుంటల ప్రభుత్వ భూమిలో కొందరు అక్రమంగా పట్టాలు పొందారని, ఆ భూమిని స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని యాదయ్య కోరారు. భూ రక్షణకు పోరాడిన వారిపై కేసులు బనాయించారన్నారు. రెవెన్యూ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వగ్రామం ఖానాపూర్‌లో జరిగిన భూ కుంభకోణంపై విచారణ చేయించి అర్హులకు భూమి పంచాలన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, పథకాలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం ఆమనగల్లు ఏరియా కన్వీనర్ శివశంకర్, కురుమయ్య, పెంటయ్య, రజాక్‌పాషా, బాలు, పవన్, లింగయ్య, రాములు, జంగయ్య, మంజుల, పెంటమ్మ, జంగయ్య, బిక్షపతి, శివ, యోగి, చెన్నయ్య పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న యాదయ్య, స్థానికులు



బండ లాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

మహాలింగేశ్వర ఆలయాన్ని అభివృద్ధి చేద్దాం



రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజలు, రైతులు సహకరిస్తే ఆలయానికి రోడ్డేసుకొని అభివృద్ధి చేసుకుందామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మహాలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 12జతల ఎడ్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. అంతకుముందు ఆలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశాలశ్రవణ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నర్సింలుగౌడ్, కార్యవర్గ సభ్యులు శ్రీను, లక్ష్మారెడ్డి, చెట్టమోని నర్సింలు, జయమ్మ, శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పర్వతాలు, ఆనంద్‌కుమార్, సురేష్‌రెడ్డి, యెన్నం శ్రీధర్‌రెడ్డి, రాములు, నాగిరెడ్డి, శ్రీశైలం, శేఖర్‌రెడ్డి, భీమయ్య, భాస్కర్‌రెడ్డి, మాల్లారెడ్డి పాల్గొన్నారు.

జాబ్‌కార్డు ఉన్నవారందరికీ పని కల్పిస్తాం

యాచారం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జాబ్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ వంద రోజుల పాటు ఉపాధి చూపి ఆదుకుంటామని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం చిన్న తూండ్ల, తక్కళ్లపల్లిలో ఉపాధిహామీ పనులను పరిశీలించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో హరితహారం నర్సరీలనుసందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట శివశంకర్‌రెడ్డి ఉన్నారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC యాదగిరి - సంతోష్‌నగర్
SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా | విశ్వనాథ్ 70 ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరాములు 70 ఎంఎం - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆత్రేయమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ | టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

తారకరామ 70 - కాచిగూడ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి | వైజయంతి 70 - నాచారం
తాక్సూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ | స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
రంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల | విజేత 70ఎంఎం - బోరబండ | మరియు
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ | VLS శ్రీదేవి - చిలకలగూడ | మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి | కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్

GEETHA FILM DISTRIBUTORS

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట

DEEPA ARTS

ఈనెల 5,6 రెండు రోజులు మాత్రమే



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



CONTACT: 9849703118

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



వెంకటేశ్వర 70ఎంఎం - కీసర | శ్రీవాణి 70ఎంఎం - నర్సాపూర్ | సాయిరాం 70 - పోచంపల్లి

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



V.R.KOLLI

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00 | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30 | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC యాదగిరి 70 - సంతోష్‌నగర్ 11.00,2.00 | విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,11.45,2.30,5.20,8.10,10.55 | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.35,4.40,7.45,10.50 | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.20,4.05,7.25,10.20 | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,1.15,4.20,7.25,10.30 | మిరాజ్ సినిమాస్ - చందానగర్ 10.10,1.15,4.20,7.25,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00 | మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50 | సినీటౌన్ - మియాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



SKML MOTION PICTURES THRO GANESH BHAI 9296509333/9299992713

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



వెంకటేశ్వర 70ఎంఎం - కీసర | శ్రీవాణి 70ఎంఎం - నర్సాపూర్ | సాయిరాం 70 - పోచంపల్లి

SHER FILMS THRO SRI LAKSHMI GAYATRI FILMS 9115995456/9391176659

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.15pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00am
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 2.00pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

ఎస్2 - వరంగల్ | ఎబిఆర్ సినిమాస్ - కరీంనగర్ | సినిమాస్ - ఆర్మూర్ | తిరుమల 70 - మహబూబ్‌నగర్
శ్రీదేవి - హన్మకొండ | గీతా - నిజామాబాద్ | రంగ 70 ఎ/సి - కోదాడ
శ్రీనివాస - కరీంనగర్ | వేణుమాల్ - నిజామాబాద్

NTR CINEMAS

50 విజయవంతమైన వ రోజు



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 6.15pm
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.30,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.30pm | జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 8.00pm | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 5.45pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.10pm | జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.45pm | నెక్లెస్ సత్వ - కవాడిగూడ 8.00pm | సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
గలేరియా - పంజాగుట్ట 1.30pm | మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.30pm | టివోలి - సికింద్రాబాద్ 4.50pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00am | టి.ఎస్.ఆర్ - కొంపల్లి 5.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
పివిఆర్ - ముసారాంబాగ్ 2.20pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00am



యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గురునాథ్‌రెడ్డి

రైతులకు అందుబాటులో యూరియా విక్రయ కేంద్రం

ఇబ్రహీంపట్నం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఎరువులు రైతులకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో యూరియా విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ కె.గురునాథ్‌రెడ్డి, ఉప్పరిగూడ ప్యాక్స్ చైర్మన్ ఏదుల్ల పాండురంగారెడ్డిలు అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డులో ఉప్పరిగూడ ప్యాక్స్ ఆధ్వర్యంలో యూరియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు డీలర్లకు యూరియా సరఫరా నిలిపివేసినందునే ప్యాక్స్ ద్వారా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని.. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ఉప్పరిగూడ సొసైటీ భవనంలో ఎరువుల విక్రయ కేంద్రం నడుస్తోందని.. దీనికి అదనంగా యూరియా కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చామన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సుజాత, మండల వ్యవసాయాధికారి విద్యాధరి, ప్యాక్స్ సీఈవో బి.గణేష్, ఏఈవో శ్రవణ్‌కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శంకర్‌నాయక్

క్రీడలపై అభిరుచి పెంచుకోవాలి

కొత్తూర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): క్రీడల పట్ల విద్యార్థులు అభిరుచి పెంచుకోవాలని జాతీయ అథ్లెటిక్, ఓఎన్జీసీ అధికారి శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. పీఎంశ్రీ యూత్ క్లబ్‌లో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శంకర్‌నాయక్ హాజరై పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. ఇందుకు స్థానిక పీఈటీలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి, పుట్టిన గడ్డకు మంచిపేరు తెచ్చిపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అంగోర్‌నాయక్, పీఈటీ నవనీత, ఉపాధ్యాయులు రవికుమార్, రాజు, బాలప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీలాలక్ష్మారెడ్డి

జీవవైవిధ్య పరిరక్షణకు పాటుపడాలి

» సీజీఆర్ చైర్‌పర్సన్ లీలాలక్ష్మారెడ్డి

కడ్తాల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న ప్రకృతి, సహజ సంపద, జీవరాశులను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్‌పర్సన్ కొర్పోలు లీలాలక్ష్మారెడ్డి అన్నారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే జీవజాతుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి సమీపంలోని ది ఎర్త్ సెంటర్‌లో సోమవారం కౌన్సిల్‌ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లీలాలక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీవవైవిధ్యాన్ని కాపాడుతామని విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ప్రకృతి రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని ఆమె తెలిపారు. వన్యప్రాణుల అవాసాలకు నష్టం కలగకుండా జీవన విధానం కొనసాగించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పుడమిని కాపాడుకోకపోతే మానవాళి మనుగడ అసాధ్యమన్నారు. సీజీఆర్ ప్రతినిధులు, విద్యాసంస్థల ఉపాధ్యాయులు వెంకటరమణ, వేణుగోపాల్, కిరణ్మయి, హరీశ్, జ్ఞానేశ్వర్, నాగేశ్, రజనీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో దినపత్రిక చదువుతున్న ఎమ్మెల్యే యాదయ్య

గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

» చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

శంకర్‌పల్లి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం శంకర్‌పల్లిలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పుస్తకాలను పరిశీలించి, దినపత్రికలు చదివారు. ఖాళీగా ఉన్న గ్రంథపాలకుడి పోస్టును భర్తీ చేయనున్నట్లు వివరించారు. పాడైన భవనాన్ని కూల్చివేసి కొత్త భవనాన్ని నిర్మించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్, మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం శామీర్‌పేట సమీపంలోని ఎంపీ ఈటల క్యాంప్ కార్యాలయంలో ఆయనను టీయూడబ్ల్యుజే రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డిమీది బాల్‌రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన డైరీ- 2025 అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి, టీయూడబ్ల్యుజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, హరినాథ్, జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, సభ్యులు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, విజయ్, శ్రీధర్‌రావు, గంగరాజు, భూపాల్, రవి, మహేందర్‌రెడ్డి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

ఆమనగల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాల ఫీజుల దోపిడీని అరికట్టాలని టీవీఎస్‌వో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీసాల వంశీ ప్రభుత్వాన్ని కోరారు. హాల్ టిక్కెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్న కళాశాలల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆమనగల్లు పట్టణంలో సోమవారం టీఎస్ఎస్‌వో సమావేశం నిర్వహించారు. సమావేశంలో వంశీ పాల్గొని మాట్లాడుతూ టెన్త్, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలో అనేక కళాశాలల, పాఠశాలల నిర్వాహకులు ఫీజుల కోసం విద్యార్థులను మానసిక వేదనకు గురిచేస్తున్నారని అన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం విద్యాసంస్థల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో టీఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వంశీ తెలిపారు. నాయకులు జగదీశ్ రెడ్డి, అరవింద్ కుమార్, నర్సింహ, రాహుల్, అనిల్, రేవంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

9 కిలోల గంజాయి స్వాధీనం

» ఇద్దరు నిందితుల అరెస్ట్.. రిమాండ్

చేవెళ్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పోలీసులు పట్టుకొని వారి నుంచి 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, డిటెక్టివ్ సీఐ ఉపేందర్‌లు తెలిపిన వివరాల ప్రకారం.. కేసారం గేట్ సమీప బైపాస్ రోడ్డు వద్ద ఒక కారు, స్కూటర్‌తో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తూ కన్పించారు. పోలీసులు వారి వద్దకు వెళ్తుండగా ఇద్దరు పారిపోయారు. మరో ఇద్దరిని పోలీసులు పట్టుకొని వారి వాహనాలను తనిఖీ చేశారు. రెండు బ్యాగుల్లో 9కిలోల గంజాయి లభించింది. పట్టుబడిన వారు గోబెరు వెంకటచైతన్య అలియాస్ షేక్ రిజ్వాన్, కురెల్లా సాయిఅరుణ్‌లను స్టేషన్‌కు తరలించారు. షేక్ అబ్బాస్, గణేశ్ పారిపోయారు. నిందితులను విచారించగా గంజాయిని మియాపూర్‌నకు చెందిన శ్రీకాంత్‌యాదవ్, ఆంధ్రప్రదేశ్‌లోని వైజాగ్‌కు చెందిన సేనల నుంచి తెచ్చి చేవెళ్లకు వచ్చినట్లు చెప్పారు. గంజాయిని, ఇద్దరు నిందితులు, కారు(టీఎస్07 యూఎల్7010), హోండా యాక్టీవా(టీఎస్07 జీటీ5042), పది వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, రెండు వేయింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. పరారైన ఇద్దరిని పట్టుకునేందు గాలిస్తున్నామన్నారు. పట్టుబడిన వారిని కోర్టులో హాజరుపర్చారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా నిందితులకు గతంలోనూ నేరచరిత్ర ఉందని చెప్పారు. గోబెరు వెంకటచైతన్య అలియాస్ షేక్ రిజ్వాన్(34)పై రాజమండ్రి, తూర్పుగోదావరి, చేవెళ్ల, మేడ్చల్ తదితర పోలీస్‌స్టేషన్‌ల్లో కేసులు ఉన్నాయన్నారు. ఉప్పల్ ప్రాంతానికి చెందిన కురెల్లా సాయి అరుణ్(25) వృత్తి కారు డ్రైవింగ్. ఇతడిపై మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు ఉందని పోలీసులు తెలిపారు.

పనులు చేసినా.. బిల్లులు రాక!

'మన ఊరు-మన బడి' కింద ప్రాథమిక పాఠశాల నిర్మాణం

- ప్రారంభించి ఏడాది గడుస్తున్నా విడుదల కాని బిల్లులు
- లబోదిబోమంటున్న కాంట్రాక్టర్

రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): టెండర్ వేసినా పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో తానే ముందుకు వచ్చి రూ.48లక్షలతో నూతన పాఠశాల భవనం నిర్మించాడు ఓ సర్పంచ్. తీరా చేసిన పనులకు బిల్లులు రాక ఎదురు చూస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. కేశంపేట మండల కేంద్రంలో శిథిలావస్థకు చేరుకున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కూల్చివేసి అదే స్థానంలో నూతనంగా పాఠశాల భవనం నిర్మించడానికి మనఊరు మనబడి పథకం కింద ఎంపిక చేశారు. ఇందుకు టెండర్లు పిలువగా కనీసం ఒక్కరు కూడా ముందుకు రాలేదు. దాదాపు ఎనిమిది సార్లు టెండర్లు పిలిచారు. అయితే, నాడు కేశంపేట సర్పంచ్‌గా ఉన్న తలసాని వెంకట్‌రెడ్డితో అధికారులు టెండర్ వేయించారు. ఆ సమయంలో ఎవరూ కూడా టెండర్ వేయకపోవడంతో వెంకట్‌రెడ్డికి పనులు మొదలు పెట్టి దాదాపు రూ.48 లక్షలు ఖర్చుచేసి నాలుగు గదులతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించారు. రంగులు వేసి, విద్యుత్ సౌకర్యం కూడా కల్పించారు. తరగతి గదుల్లో సీలింగ్ ఫ్యాన్లు, బ్లాక్‌బోర్డులను ఏర్పాటు చేశారు. పనులు పూర్తయిన వెంటనే సంబంధిత శాఖ ఏఈ ఎంబీ రికార్డు చేసి బిల్లుకోసం ఉన్నతాధికారులకు పంపించారు. అయితే, భవన నిర్మాణ పనులు పూర్తికావడంతో 2024 జనవరి 5న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల భవనాన్ని ప్రారంభించి ఏడాది గడుస్తున్నా బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్ లబోదిబోమంటున్నాడు. పనుల కోసం చేసిన అప్పులకు మిత్తి మీద పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.



కేశంపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

మిత్తీలు కట్టలేకపోతున్నా



మా గ్రామంలో పాఠశాల భవనం కట్టడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో నాటి అధికారుల సూచనతో ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణం చేశాను. దాదాపు రూ. 48లక్షలు విడుతల వారిగా ఖర్చు చేసి జనవరి 2024 వరకు పాఠశాల భవనం పూర్తి చేశాను. ఇందుకు ఏఈ ఎంబీ రికార్డు చేశారు. ఎంబీ రికార్డు చేసి ఏడాది గడుస్తున్న నేటికి ఒక్కపైసా కూడ రాలేదు. పాఠశాల భవన నిర్మాణం కోసం అప్పు చేశా.. ఇప్పుడు అప్పులకు మిత్తి కట్టలేక పోతున్నా, ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలి.

- తలసాని వెంకట్‌రెడ్డి, కాంట్రాక్టర్, కేశంపేట



ఘట్‌కేసర్‌లో సంతకాలు సేకరిస్తున్న దివ్యాంగులు

దివ్యాంగులకు ప్రత్యేక చట్టం తేవాలి

ఘట్‌కేసర్, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో ప్రతి మండలం నుంచి ఇద్దరు ప్రజాప్రతినిధుల చొప్పున నామినేట్ చేసేవిధంగా ప్రత్యేక చట్టం తీసుకురావాలని దివ్యాంగుల హక్కుల వేదిక(ఎన్పీఆర్డీ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం ఘట్‌కేసర్‌లోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 12.02 శాతం మంది దివ్యాంగులు ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో దివ్యాంగులకు పాలనపరమైన అనుభవం ఏర్పడితే తమ సమస్యలు పరిష్కరించుకునే వీలుంటుందనానరు. కార్యక్రమంలో నీరజ్‌రెడ్డి, నాగయ్య, పరమేశ్వర్, మాణిక్యం, లక్ష్మయ్య, సత్యానారాయణ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు మందలించారని విద్యార్థి ఆత్మహత్య

మేడ్చల్ ప్రతినిధి, మార్చి3 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ గేమ్స్ ఆడొద్దని తల్లిదండ్రులు మందలించడంతో ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కండ్లకోయ గ్రామానికి చెందిన గుండ్ల కిరణ్‌కుమార్(19) డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. వారి కుటుంబం నిజామాబాద్ జిల్లా భైంసా నుంచి వచ్చి 20 సంవత్సరాలుగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కండ్లకోయలో నివాసముంటున్నారు. కాగా, కిరణ్‌కుమార్ డిగ్రీ చదువుతూ ఆన్‌లైన్ గేమ్స్ ఆడుతున్నాడన్న అనుమానంతో కుటుంబ సభ్యులు అతన్ని మందలించారు. దీంతో శనివారం కళాశాలకు వెళ్లిన కిరణ్ తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కిరణ్ ఫోన్ జీపీఎస్ ఆధారంగా ట్రాక్ చేయగా ఆదివారం కండ్లకోయ సమీపంలోని సబ్‌స్టేషన్ వెనుకాన ఉన్న ఓ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



కిరణ్‌కుమార్(ఫైల్)

క్షణికావేశంలో మరో యువకుడు..

రోడ్డు ప్రమాద విషయం తల్లిదండ్రులకు తెలిస్తే మందలిస్తారేమోనని క్షణికావేశంలో ఓ యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లాల్‌గడి మలక్‌పేట్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాల్‌గడిమలక్‌పేట్ గ్రామానికి చెందిన రాగుల రమేశ్ కొడుకు రాగుల నాగరాజు(21) తండ్రి సెంట్రింగ్ పని చేస్తున్నాడు. నాగరాజు చదువు మధ్యలోనే ఆపేసి తండ్రికి తోడుగా సెంట్రిగ్ పని వెళ్తున్నాడు. సోమవారం స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లిన నాగరాజు స్నేహితుడి బైక్‌పై ఇంటికి వచ్చాడు. ఇంట్లో నుంచి చీరను తీసుకెళ్లి మల్లన్న గుడి వద్ద చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లిన సమయంలో వీరు ప్రయాణిస్తున్న కారుకు రోడ్డు ప్రమాదం జరిగిందని, దీంతో జరిగిన వాగ్వాదంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబీకులు భావిస్తున్నారు. జీనోమ్ వ్యాలీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నాగరాజు (ఫైల్)



కళాశాలలో స్పోర్ట్ మీట్‌ను ప్రారంభిస్తున్న ఏసీపీ వెంకట్‌రెడ్డి

విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 3(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని గుర్తింపు పొందాలని మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ ఏసీపీ వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవరం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఉత్కృష్ట్ ఇంటర్ కాలజ్ స్పోర్ట్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చదువు ఎంత ముఖ్యమో ఆటలు, పాటలు అంతే ముఖ్యమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయటానికి కళాశాలల యాజమాన్యాలు ఆటల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలనానరు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్‌రెడ్డి, త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ డాక్టర్ లోకనాథం పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని శ్రీమల్లికార్జునస్వామి కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న యాదవ సంఘం నాయకులు

ఘనంగా మల్లన్న కల్యాణం

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): శామీర్‌పేటలోని శ్రీమల్లికార్జునస్వామి జాతర, కల్యాణోత్సవాన్ని సోమవారం యాదవసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని సోమవారం భక్తులు, వివిధ పార్టీల నాయకులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. అనంతరం అగ్ని గుండాలు తొక్కి స్వామివారికి పూజలు చేశరు. ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనిత, బీఆర్ఎస్ నాయకులు, దర్శించుకున్నారు.



మల్లికార్జునస్వామి వారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడిగా వెంకటయ్య

దుద్యాల, మార్చి 3 (ఆంధ్రజ్యోతి): యాదవ హక్కుల పోరాట సమితి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పుర్ర వెంకటయ్యయాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మేకల రాములు నివాసంలో జిల్లా అధ్యక్షుడిగా వెంకటయ్య యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించారని, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ జంగయ్యయాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనివాస్‌యాదవ్, మల్లేశ్ యాదవ్, వీరేందర్‌యాదవ్, అంజియాదవ్ పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న జిల్లా అధ్యక్షుడు పుర్ర వెంకటయ్య యాదవ్



గుంతవద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పెద్దేముల్ యువకులు

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా?

రోడ్డు గుంతలు పూడ్చాలని పెద్దేముల్ వాసుల నిరసన

పెద్దేముల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఏర్పడిన గుంతలతో జనాల ప్రాణాలు పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆర్ అండ్‌బీ రోడ్డుపై పడ్డ గుంతలను పూడ్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలంటూ పెద్దేముల్ గ్రామస్తులు సోమవారం నిరసన వ్యక్తం చేశారు. పెద్దేముల్ మండల కేంద్రం సమీపంలోని కోట్‌పల్లి ప్రాజెక్టు కాల్వపై పెద్ద గుంత ఏర్పడింది. గతంలో ఇక్కడ ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. కొద్దిరోజుల క్రితం ఓ వ్యక్తి బైక్‌పై అదుపుతప్పి పడిపోయి ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం ఇక్కడే మళ్లీ గుంతను తప్పించబోయి రెండు బైకులు ఢీకొట్టుకున్నాయి. దీంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పెద్దేముల్ గ్రామానికి చెందిన యువకులు అక్కడికి చేరుకొని నిరసన తెలిపారు. తాండూరు-సంగారెడ్డి ప్రధానరోడ్డు కావడం వల్ల ఈరోడ్డుపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయని, సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే గుంతలకు మరమ్మతులు చేయాలని కోరారు. మరమ్మతుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.


నియామపత్రం అందజేస్తున్న పురుషోత్తం

చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వీసీగా శంకర్‌లింగం

మొయినాబాద్ రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అధ్యాపక బృందం నిబద్దతతో పనిచేస్తేనే విద్యాసంస్థకు మంచి పేరు, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. మండలంలోని హిమాయత్ నగర్ గ్రామంలో గల చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ శంకర్‌లింగం నియమితులయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో సోమవారం ఆయనకు చైర్మన్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి నియమాకపత్రాన్ని అందజేశారు. ప్రొఫెసర్ తన అనుభవంతో యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌రెడ్డి, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ సాత్వికరెడ్డి, దామోదర్ తదితరులున్నారు.

ఘనంగా ధ్వజారోహణం

- కడ్తాల్ చరికొండ వేణుగోపాలస్వామి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు
- భక్తిశ్రద్ధలతో బేరీపూజ, అభిషేకాదులు

కడ్తాల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చరికొండ వేణుగోపాలస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు సోమవారం ఆలయ ప్రధాన అర్చకుడు చక్రవర్తి శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ధ్వజారోహణం, అభిషేకాలు, బేరీపూజ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వస్తున్నారు. నిర్వాహకులు భక్తులకు విశాల వసతులు కల్పించారు. నాయకులు పాలకుర్ల రాములు, నర్సింహగౌడ్, జంగయ్య, లక్ష్మయ్య, భీష్మాచారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


కడ్తాల్ : ధ్వజారోహణంలో అర్చకులు


ఆమనగల్లు : వేంకటేశ్వరస్వామి ఆలయం

బ్రహ్మోత్సవాలకు వేంకటేశ్వరాలయం ముస్తాబు

ఆమనగల్లు : జిల్లాలో ప్రసిద్ధ ప్రముఖ పుణ్యక్షేత్రంగా, దర్శనీయ స్థలంగా వెలుగొందుతున్న ఆమనగల్లు పట్టణంలోని అలివేలుమంగ సమేత శ్రీ వెంకటగిరి వేంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. ప్రతీ ఏటా ఫాల్గుణ శుద్ధ సప్తమి మొదలు ఫాల్గున శుద్ధ ఏకాదశి వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా మహబూబ్‌నగర్, హైదరాబాద్, నల్గొండ, నాగర్‌కర్నూల్, తదితర జిల్లాల నుంచి జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరవుతారు. ఈనెల 6 నుంచి 10వరకు కొనసాగే అలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల కోసం ఆలయం వద్ద నిర్వాహకులు విశాల వసతులు ఏర్పాటు చేశారు. ధర్మకర్త దివంగత గూడవెంకటాచార్యులు భక్తులు, దాతల సహకారంతో ఘణనీయమైన అభివృద్ధి చేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఆమనగల్లు మండల పరిధిలోని రాంనుంతల గేటు సమీపంలో గల అయ్యసాగర్ శ్రీ త్రిపురాంతకేశ్వర వీరభద్ర స్వామి భద్రకాళి, సరస్వతి, శ్రీరామాంజనేయ ఆలయాల్లో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం వైభవంగా ముగిశాయి. వారం రోజులపాటు వేడుకలు కనుల పండువగా కొనసాగాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ముగింపు వేడుకల్లో భాగంగా చక్రతీర్థంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, నాయకులు భట్టు నర్సిరెడ్డి, ఎన్‌టీ పంచాక్షరి, మల్లప్ప, వైద్యనాథ్, కర్ణాకర్ రెడ్డి, యాదగిరిరెడ్డి, వీరయ్య, పంతూనాయక్, ఆనంద్, యాదిలాల్, శ్రీనునాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, అర్చకుడు చంద్రశేఖర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

బైక్‌ను ఢీకొన్న కారు
భర్త మృతి, భార్య.. కూతురికి తీవ్ర గాయాలు


సంఘటనా స్థలంలో మృతిచెందిన మైలారం జంగయ్య, తీవ్రంగా గాయపడిన పార్వతమ్మ, కూతురు అశ్విత

మంచాల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఆగాపల్లి సాగర్ రహదారి రక్తసిక్తమైంది. సోమవారం మధ్యాహ్నం మంచాల పోలీస్‌స్టేషన్ పరిధి ఆగాపల్లి సమీపంలో సాగర్‌హైవేపై వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న టూవీలర్ బైక్‌ను ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా అతడి భార్యాపిల్లలు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్సై సతీష్ కథనం మేరకు.. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఎరుగళ్లపల్లికి చెందిన మైలారం జంగయ్య(27), తన భార్య పార్వతమ్మ, కూతురు అశ్వితలతో కలిసి సోమవారం స్వగ్రామం నుంచి నగరానికి బైక్‌పై వెళ్తున్నారు. ఈక్రమంలో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎదురుగా నెక్సా కారు వేగంగా వస్తూ అదుపుతప్పి బైక్‌ను ఢీకొట్టింది. దాంతో జంగయ్య అక్కడికక్కడే మృతిచెందగా పార్వతమ్మ, అశ్వితలు తీవ్రంగా గాయపడ్డారు. ఈమేరకు స్థానికుల సమాచారంతో మంచాల పోలీసులు క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని.. కారు డ్రైవర్ కోవూరి నర్సింగ్‌రావును అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య


నరేష్(ఫైల్)

ఆదిభట్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై బాల్‌రాజు కథనం మేరకు.. ఆదిభట్ల మున్సిపాలిటీలోని ఎంపీపటేల్‌గూడకు చెందిన పట్నం నరేష్(36) మద్యానికి బానిసై నిరంతరం భార్యతో గొడవ పడుతుండేవాడు. దాంతో అతడి భార్య 5 నెలల క్రితం ఆదిభట్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నరేష్‌పై కేసు నమోదు చేసి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. తాగుడుకు బానిసైన నరేష్ పని చేయకుండా ఖాళీగా ఉంటున్నాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి మద్యం సేవించి ఇంటికొచ్చాడు. అనంతరం భార్యతో గొడవపడ్డాడు. భార్య తన ఇద్దరు పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపించి డోర్ పెట్టుకున్నాడు. దాంతో నరేష్ భార్య డయల్ 100కు సమాచారం ఇవ్వడంతో పోలీస్‌లు సంఘటన స్థలానికి చేరుకొని భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చి వెళ్లారు. ఆ తరువాత మళ్లీ భార్యను ఇద్దరు పిల్లలను బయటకు పంపి నరేష్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి అన్న ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కే సు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల్‌రాజు చెప్పారు.

దివ్యాంగులకు స్మార్ట్ కార్డులు!

(5వ పేజీ తరువాయి)

పత్రాల సంతకాలు చేసే అవసరం లేకుండా డిజిటల్ సంతకాలు ప్రవేశపెడుతున్నారు. దీనికి సంబంధించి వైద్యులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఇప్పటి వరకు 27,393 మంది దివ్యాంగులు పింఛన్ పొందుతున్నారు. సదరం శిబిరంలో వైద్య నిపుణులు వైకల్యాన్ని నిర్ధారించి శాతాన్ని పోర్టల్‌లో నమోదు చేస్తారు. ఇప్పటి వరకు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే విధానంలో 7 కేటగిరీల వారికి మాత్రమే అవకాశముండగా కొత్త పోర్టల్‌లో 21(వివిధ రకాల వైకల్యత్వాలు) కేటగిరీలను చేర్చారు. ఇప్పటి వరకు సదరం ధ్రువపత్రం కాగితం రూపంలో ఉండగా ఇక నుంచి స్మార్ట్‌కార్డులు రానున్నాయి. ఇందులో ఐడీ నంబర్, పేరు, వైకల్యం ద్వారా లేదా మహిళా శిశుసంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు చేరతాయి. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే ఈ విధానం అమల్లో ఉండగా ఇకపై మన రాష్ట్రంలోనూ అమలు చేసే కసరత్తు జరుగుతోంది. సదరం కార్డుతో దివ్యాంగులు బస్సులు, రైలు ప్రయాణల్లో సబ్సిడీ, ప్రభుత్వాల ఇతర ప్రయోజనాలూ పొందొచ్చు.

రెండు ఆస్పత్రుల కేటాయింపు



జిల్లాకు వనస్థలిపురం ఏరియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రిని యూడీఐడీ(యూనిక్ డిసెబిలిటీ) పోర్టల్ కింద కేటాయించారు. ఇక నుంచి దివ్యాంగులు తమ దరఖాస్తులను ఈ ఆసుపత్రులకు దరఖాస్తు చేసుకోవాలి. ఇప్పటి వరకు ఏడు రకాల వైకల్యత్వాలపైనే సదరం సర్టిఫికెట్ ఇచ్చాం. ఇకపై ఈ స్థాయిని విస్తరిస్తూ ప్రభుత్వం దివ్యాంగులకు మరిన్ని రుగ్మతలను(21) చేర్చుతూ ఆదేశాలిచ్చింది. గతంలో సదరం స్లాట్స్ మీసేవల్లో మాత్రమే బుక్ చేసుకునే వీలుండేది. కొత్త యూడీఐడీ ద్వారా మీసేవ కేంద్రం, సొంత స్మార్ట్‌ఫోన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది.

\- శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ

భవనాల వినియోగమేది?

(5వ పేజీ తరువాయి)

ఇక్కడ కార్యాలయం లేదు. దీన్ని వినియోగించుకుంటే కార్యాలయ కొరత తీరుతుంది. అలాగే అంగడి బజార్‌లో మాంసం మార్కెట్ షెడ్డు నిరుపయోగంగా ఉంది. 20ఏళ్ల క్రితం దీనిని నిర్మించారు. వ్యాపారులు రోడ్లపక్కనే అమ్మకాలు సాగిస్తూ షెడ్లను వినియోగించడం లేదు. ఆమనగల్లు మండల పరిషత్ ఆవరణలోని పాత పశువుల ఆస్పత్రి, గృహ నిర్మాణ శాఖ కార్యాలయం, సిబ్బంది క్వార్టర్లు, గోదాములు శిథిలావస్థకు చేరాయి. మార్కెట్ యార్డ్‌లో క్యాంటీన్, రైతు విశ్రాంతి భవనాలు వినియోగంలో లేవు. వ్యవసాయ శాఖ కార్యాలయం కూడా అసంపూర్తిగానే ఉంది. గుర్రంగుట్ట వద్ద సింగిల్ విండో భవనం నిరుపయోగంగా మారింది. కాలనీల్లో కమ్యూనిటీ భవనాల నిర్వహణ లేదు. అలాగే పోలీస్‌స్టేషన్ వెనుక బీసీ హాస్టల్ వినియోగంలో లేక శిథిలావస్థకు చేరింది.


మండల పరిషత్ ఆవరణలో శిథిలమైన గోదాంలు

ప్రభుత్వానికి నివేదించాం



నిరుపయోగ, వినియోగంలోకి లేని భవనాల గురించి జిల్లా ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. అయితే, దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాలు ప్రస్తుతం శిథిలమయ్యాయి. ఈమేరకు తాము ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటాం.

\- కుసుమ మాధురి, ఎంపీడీవో, ఆమనగల్లు

'స్థానిక' సమరానికి సిద్ధంగా ఉండాలి


భూమిపూజలో ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు

షాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో పార్టీ జెండా కోసం మండలాధ్యక్షుడు మద్దూరి మానయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి ఎంపీ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు పీసరి సతీష్ రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, సత్యనారాయణ, కిరణ్, మహేందర్, మహేష్, రవీందర్ గౌడ్, నరేష్, విష్ణు, విజయ్‌కుమార్, నారాయణ, రవిగౌడ్, సురేష్, అనంతం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

25 శాతం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించండి

ఆమనగల్లు/రంగారెడ్డి అర్బన్/ఆదిభట్ల, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అనధికార పాట్లు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులో 25శాతం రాయితీ పొందాలని కేశంపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) రవిచంద్రకుమార్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ, కార్యదర్శులు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అనధికార పాట్లు, లేవుట్లను రెగ్యులరైజ్ చేయడానికి ఈనెల 3 నుంచి 31 వరకు గడువు ఇచ్చిందని తెలిపారు. ఫీజు చెల్లించిన వారికి ఫీజులో 25శాతం రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ సంబంధించి హెల్ప్‌డెస్క్ నెంబర్-8125209849 ఏర్పాటు చేశామని తెలిపారు. అనుమానాలుంటే నివృత్తి చేసుకోవాలని కోరారు. ఎంపీవో కిష్టయ్య, ఆర్‌ఐ నివేదిత పాల్గొన్నారు. అలాగే ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు దారులు ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్దీకరించుకోవానికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కోరారు. ఆమనగల్లు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణపై సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రూ.వెయ్యి చెల్లించి ఎల్‌ఆర్‌ఎస్ కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్లాట్ల యజమానులు 25శాతం రాయితీతో ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లించి అనధికారిక లేఅవుట్లలోని ప్లాట్లను రెగ్యులర్ చేసుకోవాలన్నారు. అలాగే మార్చి 31 లోపు ఎల్‌ఆర్‌ఎస్ చేయించుకునే దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ తెలిపారు. మున్సిపాలిటీలో సుమారుగా 17,613 ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 5 వేలకుపైగా దరఖాస్తులు పూర్తయ్యాయని చెప్పారు. అనుమతి లేని లేఅవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్ట్రేషన్ అయ్యాయని, మిగతా ప్లాట్లు రిజిస్ట్రేషన్ కాలేదన్నారు. మిగిలిన దరఖాస్తుదారులు ఈ నెల 31 లోపు ఎల్‌ఆర్‌ఎస్ ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు.

గ్రామకంఠం భూమిని కాపాడాలి


ఫిర్యాదు చేస్తున్న సోలీపూర్ గ్రామస్తులు

షాద్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 3(ఆంధ్రజ్యోతి): ఫరూఖ్‌నగర్ మండలం సోలీపూర్ గ్రామ శివారులోని గ్రామ కంఠం భూమిని కాపాడాలని సోమవారం గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో పిర్యాదు చేశారు. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1, 102 లో ప్రభుత్వం, గ్రామ కంఠం భూమి ఉందని తెలిపారు. ఆ భూమిలో గేదెల షెడ్లు, అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేసేందుకు కొందరు యత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి పక్కన రియల్‌వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఆ వెంచర్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. ఆక్రమించుకున్న గ్రామ కంఠం భూమిని 10 శాతం భూమిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ, గ్రామకంఠం భూములు ఎంత ఉన్నాయో సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని తహసీల్దార్‌కు గతంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి మండల సర్వేయర్ వచ్చి సర్వేచేసి కొన్నిచోట్ల హద్దురాళ్లు పాతి మరికొన్ని చోట్ల పాతలేదని తెలిపారు. సర్వే రిపోర్టులు అడిగినా ఇవ్వడం లేదన్నారు. గ్రామ శివారులో మాదిగోనికుంట ఉందని, అది కూడా ఆక్రమణకు గురయ్యే ప్రమాదముందన్నారు. సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో సింగపాగ జంగయ్య, శివకుమార్, నర్సింహ, శ్రీశైలం, కుమార్ ఉన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

షాబాద్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని మాజీ సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరీ రవీందర్ అన్నారు. సోమవారం షాబాద్‌లో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మాజీ ఎంపీటీసీ అశోక్, వెంకటయ్య, అస్మత్‌పాష, దండు రాహుల్‌గుప్తా, జంగయ్య, రాములు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి చేయూత

కొత్తూర్, మార్చి 3: (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని ఎస్‌బీ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప దేవాలయానికి బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు కడాల శ్రీశైలం రూ.51వేలు, ఎమ్మె నారాయణ రూ.51వేల విరాళం అందజేసి ఉదారతను చాటుకున్నారు. కొత్తూర్ మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణ చేతుల మీదుగా విరాళాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

సేవా కార్యక్రమాల్లో పోటీ పడాలి : సీఐ

కడ్తాల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు పోటీ పడాలని కడ్తాల సీఐ శివప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ జూలూరి రమేశ్-సునీత దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రాన్ని సోమవారం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి దోనాదుల మహేశ్‌లతో కలిసి సీఐ శివప్రసాద్ ప్రారంభించారు. లయన్స్ క్లబ్ పీఆర్‌వో ఎంఏ పాష, కోశాధికారి గుజ్జరి నర్సింహ, రాజేందర్, తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

యాచారం, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఎలాంటి ఇబ్బందులున్నా తమకు వివరిస్తే సమస్యలు పరిష్కరిస్తామని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ సీఐ కృష్ణంరాజు చెప్పారు. సోమవారం రాత్రి మీర్‌ఖాన్‌పేటలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం


తిమ్మాపురంలో బహుమతులు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నర్సింహ

మొయినాబాద్ రూరల్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు తమ జీవిత లక్ష్యాల్లో క్రీడలను భాగస్వామ్యం చేసుకోవాలని, క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మేడిపల్లి నాయకుడు, సామాజిక కార్యకర్త కొత్తపల్లి సురేందర్ అన్నారు. మండలంలోని గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్రస్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ సందర్భంగా 36 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో కొండాపూర్, తేర్‌పోల్ జట్లు తలపడగా కొండాపూర్ విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకు బహుమతితో పాటు షీల్డును సురేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. మాజీ సర్పంచ్ నవీన్, మల్లేష్, వెంకటేష్, కావాలి నవీన్ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు చేయూతనివ్వాలి

రంగారెడ్డి అర్బన్ : గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న టోర్నమెంట్లు క్రీడాకారులకు ఎంతో దోహదపడతాయని.. మండల, జిల్లాస్థాయిలో రాణించేలా క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని కందుకూరు మండలం తిమ్మాపురం మాజీ సర్పంచ్ గంగాపురం గోపాల్‌రెడ్డి, నాయకులు వట్నాల శేఖర్‌గౌడ్, నర్సింహలు కోరారు. జనవరి 10 నుంచి సోమవారం వరకు తిమ్మాపురంలో నిర్వహించిన టీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశంలో వారు పాల్గొని బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని వట్నాల శేఖర్‌గౌడ్ రూ.41లతో పాటు షీల్డు అందజేశారు. ద్వితీయ బహుమతి సన్నీళ్ల నర్సింహ రూ.30తో పాటు షీల్డు అందజేశారు. మూడవ బహుమతి అరిగ రమేష్ రూ.15వేలు, షీల్డు అందజేశారు. ప్రతిభ కనబర్చిన 6టీమ్‌లకు ఒక్కో రూ.5వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మంద యాదగిరి, సన్నీళ్ల పవన్, పున్న జ్ఞానేశ్వర్, డి.బీమయ్య, తదితరులున్నారు.


మొయినాబాద్ రూరల్ : విజేతగా నిలిచిన కొండాపూర్ జట్టుతో సురేందర్, తదితరులు

సంక్షిప్తంగా..

ఆమనగల్లు : పార్టీ కోసం అంకిత భావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల్లో తగిన గుర్తింపు ఉంటుందని ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఏఐసీసీ ఈగల్ కమిటీ సభ్యులుగా నియమితులై తొలిసారిగా ఆమనగల్లుకు వచ్చిన వంశీచంద్‌ను బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎంఏ ఖలీల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సత్కరించి అభినందించారు.

మంచాల : పేదలు సాగుచేసుకుంటున్న సీలింగ్, లావణి, అసైన్డు భూములకు పట్టాలు కల్పించాలని మాదిగ జేఏసీ ఇబ్రహీంపట్నం డివిజన్ చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత రైతులతో మంచాలలో ఆందోళన నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. బాధిత రైతులందరికీ పట్టాదారు పాసుబుక్కులు మంజూరు చేయాలని కోరారు. ఆందోళనలో మాదిగ జేఏసీ నేతలు దుబ్బాక సూర్యం, ఊరిపక్క యాదయ్య, శ్రీనివాస్, చివిరాల పాండు, జోగు వినోద్‌కుమార్, కిషన్, చిరంజీవి పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల కేంద్రానికి చెందిన మంకి మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని జీఎస్‌ఆర్ యువసేన నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి గోలి శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేలు ఆర్థిక సాయాన్ని చలిచీమల సతీష్, సుమన్ నాయక్, సైదులుగౌడ్‌లు అందజేశారు.

కొత్తూర్‌ను సుందరంగా తీర్చిదిద్దుతా


ఎమ్మెల్యే శంకర్‌కు వినతిపత్రమిస్తున్న కాలనీవాసులు

కొత్తూర్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పడిన కొత్తూర్ మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దుతానని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని పలు వార్డులతో పాటు, స్టేషన్ తిమ్మాపూర్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పలు సమస్యలపై ఆరా తీశారు. మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో సీసీ రోడ్ల సౌకర్యం లేక ఇబ్బందులకు గురవుతున్నామని, భూగర్భ మురుగునీటి కాలువలు కూడా ఏర్పాటు చేయాలని కాలనీల వాసులు ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలో కొన్ని సమస్యలు తన దృష్టికి వచ్చాయని, వాటిని అంచలంచెలుగా పరిష్కారిస్తామని అన్నారు. కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, నాయకులు జెనిగె జగన్, ఎమ్మె సత్తయ్య, కమ్మరి జనార్ధన్‌చారి, చిల్కమర్రి నర్సింహ, అంజనేయులు, జగదీశ్వర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు నాణ్యతగా నిర్మించాలి

షాద్‌నగర్ రూరల్ : గ్రామాల్లో సీసీ రోడ్లు నాణ్యత లోపించకుండా నిర్మించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం లింగారెడ్డిగూడలో సోమవారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 18 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. సీఆర్‌ఆర్ ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.10లక్షలు, డీఎఎఫ్‌టీ కింద రూ.8లక్షలు మంజూరైనట్లు వివరించారు. మాజీ సర్పంచ్ సుజాత, నాయకులు మల్లేష్, సురేష్ గౌడ్, రమేష్ గౌడ్, అంజయ్య, ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కృషితో విద్యా సంస్థలకు మహర్దశ

షాద్‌నగర్ అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ప్రభుత్వ విద్యా సంస్థలకు మహర్దశ వరిస్తున్నదని మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బాబర్‌ఖాన్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫరూఖ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 3అదనపు గదుల నిర్మాణానికి రూ.43.50 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులను కూల్చివేయించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన గదులను నిర్మించకపోవడం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించడంతో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని, దాతల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తున్న ఎమ్మెల్యే, చారిత్రాత్మక పాఠశాల అయిన మొగిలిగిద్దకు సీఎం రేవంత్‌రెడ్డిని రప్పించి, రూ.10కోట్లతో నూతన భవనానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. రఘునాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు వ్యక్తిగత స్వార్థం తప్ప విద్యాభివృద్ధిని పట్టించుకోలేదని ఆరోపించారు. జి.బాల్‌రాజ్‌గౌడ్, కొంకళ్ళ చెన్నయ్య, ముబారక్‌ఖాన్ పాల్గొన్నారు.

విద్యార్థులు టెన్త్‌లో సత్తా చాటాలి


కొత్తపేటలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న విశాలశ్రవణ్‌రెడ్డి

రంగారెడ్డి అర్బన్, మార్చి 3(ఆంధ్రజ్యోతి): కేశంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు టెన్త్‌లో సత్తా చాటాలని కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి సూచించారు. సోమవారం తన జన్మదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కేశంపేట కస్తూర్బా గాంధీ విద్యాలయం, పాపిరెడ్డిగూడ, కొండారెడ్డిపల్లి, కాకునూర్, నిర్దవెల్లి, కేశంపేట, వేముల్‌నర్వ, కొత్తపేట, ఎక్లాస్‌ఖాన్‌పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ చదువుతున్న 384మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను అందించారు. అంతకుముందు కేజీబీవీలో విద్యార్థులతో కలిసి కేక్‌కట్ చేశారు. టీచర్లు విశాలను సత్కరించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి గౌసియాబేగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, నవీన్, రమేష్, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ఉంటా


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న రాఘవేందర్ రెడ్డి

ఆమనగల్లు, మార్చి 3(ఆంధ్రజ్యోతి): అన్నదాతల కష్టాలు తెలిసిన వాడినని, వారికి ఏ కష్టం వచ్చిన అండగా నిలిచి ఆదుకుంటానని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు.జంగారెడ్డిపల్లిలో సోమవారం పర్యటించారు. ట్రాన్స్‌ఫార్మర్‌పై ఓవర్‌లోడ్‌తో గ్రామానికి చెందిన 25మంది రైతులు పడుతున్న ఇబ్బందులను ఇటీవల సుంకిరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌కు డీడీలు చెల్లించినా మెటీరియల్ లేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతుందని తెలిపారు. దాంతో రాఘవేందర్‌రెడ్డి ట్రాన్స్‌ఫార్మర్ సాంకేతిక సమస్యల పరిష్కారం, మెటీరియల్ కోసం రూ.46 వేలు సమకూర్చారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను రైతులందరికీ లోడ్ సరిపోయేలా మరోచోట ఏర్పాటుచేయించి ప్రారంభించారు. ఎండీ ఖాదర్ ఖాద్రీ, దుద్దు కృష్ణ, చెన్నయ్య, కొండల్, చంద్రయ్య, అల్లాజీ, జంగయ్య, అంజయ్య, ఈదన్న, పర్వతాలు, మల్లేశ్, రమేశ్, జంగయ్య, వెంకటయ్య, శ్రీనయ్య, రమేశ్ తదితరులు ఉన్నారు.